క్లుప్తంగా

నేడు, రేపు వినికిడి పరీక్ష శిబిరం

నల్లగొండ టౌన్‌ : పట్టణంలోని శ్రావ్య స్పీచ్‌ హియరింగ్‌ సెంటర్‌లో 14వ వార్షికోత్సవం సందర్భంగా అన్ని వయస్సుల వారికి ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆడియాలజిస్ట్‌ డాక్టర్‌ రమ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. వినికిడి లోపం ఉన్న వారికి ఆరోగ్యశ్రీ (తెల్లరేషన్‌ కార్డు) కలిగిన వారికి తక్కువ ధరలో చెవి మిషన్లు అందజేస్తామన్నారు. వివరాలకు 99669 40294ను సంప్రదించాలని కోరారు.

అంగన్‌వాడీలో 'పోషణ పక్షం' నిర్వహించాలి

మిర్యాలగూడ టౌన్‌ : ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ పక్షం-2024' కార్యక్రమాన్ని ఈనెల 23వ తేదీ వరకు నిర్వహించాలని మిర్యాలగూడ అర్బన్‌ సీడీపీఓ మమత అన్నారు. శనివారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ 'పోషణ పక్షం' కార్యక్రమాన్ని వివిధ రకాలలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా పోషణ బీ పడాయి, బీ గిరిజన, సాంప్రదాయ, ప్రాంతీయ, ఆహార పద్ధతుల పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు. గర్భిణుల ఆరోగ్యం, శిశు, చిన్న పిలల ఆహార ఆచరణలను నిర్వహించాలన్నారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : దేవరకొండ నియోజకవర్గంలో ఆదివారం ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. దేవరకొండ ఎమ్మెల్యేతో కలిసి మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

నేడు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

చింతపల్లి : మండల కేంద్రంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో రోడ్డు విస్తర్ణ, సెంట్రల్‌ లైటింగ్‌ పనులకు శంకస్థాపన, అనంతరం సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

యూత్‌ కాంగ్రెస్‌ జిల్లా కార్యదర్శిగా అనిల్‌కుమార్‌

డిండి : యూత్‌ కాంగ్రెస్‌ జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని గోనబోయనపల్లి గ్రామానికి చెందిన పేరుమాల్ల అనిల్‌కుమార్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజరమేష్‌ యాదవ్‌ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి అప్ప జెప్పిన బాధ్యతకు కట్టుబడి కాంగ్రెస్‌ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన వారందరికి అనిల్‌కుమార్‌ కృతజ్ఞతలు తెలిపారు.

కోలాట బృందానికి చీరలు పంపిణీ

మిర్యాలగూడ టౌన్‌ : మండలంలోని తడకమళ్ల గ్రామానికి చెందిన ఏఆర్‌ హెడ్‌కానిస్టేబల్‌ బొమ్మగాని రాంబాబు గౌడ్‌- జానకి దంపతుల ఆధ్వర్యంలో శనివారం కోలాట బృందానికి చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్‌, యాదగిరి గౌడ్‌, దుర్గయ్య గౌడ్‌, రమేష్‌ గౌడ్‌, సాలమ్మ, దుర్గమ్మ, సునిత, ఆకాశ్‌ గౌడ్‌, స్థానికులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ ఫోన్‌ అప్పగింత

కొండమల్లేపల్లి : పోగొట్టుకున్న సెల్‌ ఫోన్‌ను తిరిగి బాధిత మహిళకు కొండమల్లేపల్లి పోలీసులు శనివారం అందజేశారు. డిసెంబర్‌ 27, 2023న మల్ల రజిత కొండమల్లేపల్లి నుంచి నాంపల్లికి ఆటోలో ఓ ఫంక్షన్‌కు వెళ్తూ మార్గమధ్యలో సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుంది. ఈ మేరకు ఆమె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సీఈఐఆర్‌ యాప్‌ ద్వారా సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి స్టేషన్‌లో రజితకు ఎస్‌ఐ రామ్మూర్తి అందజేశారు.

జంగయ్య మృతి బాధాకరం

చింతపల్లి : మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్‌ నాయకులు మిడిదొడ్డి జంగయ్య మృతి బాధాకరమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం స్వగ్రామంలో మృతి చెందగా ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, నాయకులు యాచారం శ్రీశైలం, వీరయ్య, మిడిదొడ్డి వెంకటయ్య, సీతయాదయ్య, ఆరెకంటి పాపయ్య, కృష్ణయ్య, జంగయ్య, సత్తయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో సమస్యల తిష్ట

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత
- తాగునీటి వసతి కరువు
- రోగులకు అందని మెరుగైన వైద్యం
- అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌ లేక ఇబ్బందులు


డిండి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

డిండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు సమస్యలు తిష్టవేశాయి. మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో సిబ్బంది కొరత ఉండటంతో ప్రతినిత్యం ఆస్పత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందడం లేదు. పీహెచ్‌సీకి ఇద్దరు మండల వైద్యాధికారులకు గాను ఒక్కరుండగా, ముగ్గరు స్టాఫ్‌నర్సులకు మూడు ఖాళీలు, ఇద్దరు సూపర్‌వైజర్లకు ఒక్కరూ మాత్రమే ఉన్నారు. మండల కేంద్రంతోపాటు నాగర్‌కర్నూల్‌ జిల్లాలోని వంగూరు, ఉప్పునుంతల, చారగొండ మండలాల నుంచి ప్రతి రోజూ వందల సంఖ్యలో పీహెచ్‌సీకి వచ్చే రోగులకు సరైన వైద్యం అందడం లేదని ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ఆస్పత్రికి వచ్చే రోగులకు కనీసం నీటి సౌకర్యం కూడా లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని 38 గ్రామ పంచాయతీల్లో 11 సబ్‌సెంటర్లున్నాయి. మండల పరిధిలోని వీరబోయనపల్లి, సింగరాజుపల్లి, రహమంతపూర్‌, తవక్లాపూర్‌, కందుకూర్‌, బ్రాహ్మణపల్లి, వావిల్‌కొల్‌, టి గౌరారం, కామేపల్లి, గోనబోయినపల్లి, ప్రతాప్‌నగర్‌, ఖానాపూర్‌ , చెర్కుపల్లి, బొగ్గలదొన తదితర గ్రామాల ప్రజలు దాదాపు 20కిలో మీటర్ల దూరం నుంచి వైద్య సేవలకు డిండి పీహెచ్‌సీకి వస్తుంటారు. ఆయా గ్రామాల్లోని ప్రజలకు ఏదైనా అత్యవసర వైద్య పరిస్థితి ఏర్పడితే డిండి కి 108 అంబులెన్స్‌ సౌకర్యం లేకపోవడంతో సమీప మండలాలైన దేవరకొండ, వంగూరు, అచ్చంపేట అంబులెన్స్‌లను ఆశ్రయించాల్సి వస్తుంది. సమయానికి అక్కడా అందుబాటులో లేకపోతే ప్రైవేట్‌ వాహనాలను ఆశ్రయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నత వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి డిండి పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరిస్తా



మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సిబ్బంది కొరత, పలు సౌకర్యాలు లేని కారణంగా రోగులు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమే. పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

– ఎస్‌. శైలి, పీహెచ్‌సీ వైద్యాధికారి

108 సౌకర్యం కల్పించాలి



డిండి మండలానికి 108 అంబులెన్స్‌ సౌకర్యం లేకపోవడంతో అత్యవసర చికిత్స సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అత్యవసర సమయంలో ప్రైవేట్‌ వాహనాలను ఆశ్రయించడంతో ఆర్థికభారం పడుతుంది. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పదించి 108 అంబులెన్స్‌ సౌకర్యం కల్పించాలి.

– మేడమోని నీరంజన్‌, డిండి

తాగునీటి వసతి లేదు



పీహెచ్‌సీకి వచ్చే రోగులకు కనీసం తాగు నీటి సౌకర్యం కూడా లేదు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో మాత్ర వేసుకునేందుకు తాగు నీరు కూడా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. వెంటనే నీటి సౌకర్యంతో పాటు ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

– బల్మూరి కవిత

ఎర్రబెల్లికి బస్‌ సర్వీస్‌ పునరుద్ధరణ

సాక్షి ఎఫెక్ట్‌..


ఎర్రబెల్లికి వచ్చిన బస్సు

నిడమనూరు : నల్లగొండ-ఎర్రబెల్లి-నిడమనూరు బస్సు సర్వీస్‌ ఆర్టీసీ అధికారులు పునరుద్దరించారు. కొన్నాళ్లుగా నల్లగొండ- నిడమనూరు బస్సు వయా ఎర్రబెల్లి మీదుగా నడిచేది. కొన్నాళ్ల కిందట బస్‌ సర్వీస్‌ను నిలిపి వేశారు. ఫిబ్రవరి 25వ తేదీన 'సాక్షి'లో 'పల్లె వైపు చూడని బస్సు' శీర్షికన కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి స్పందించిన స్థానిక ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి నల్లగొండ డిపో మేనేజర్‌ దృష్టికి తీసుకెళ్లాడు. మండలంలో వివిధ రూట్లలో బస్సు సర్వీసులను పునరుద్దరించాలని తనను కలవడానికి వచ్చిన రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కోరారు. నల్లగొండ నుంచి ఎర్రబెల్లి ద్వారా నిడమనూరుకు అక్కడ నుంచి 14వ మైలు ద్వారా నల్లగొండకు వెళ్లేలా మార్పు చేశారు. దీంతో గ్రామాలకు, నిడమనూరు నుంచి నల్లగొండకు అదనంగా బస్సు సర్వీసు అందుబాటులోకి తెచ్చారు. బస్‌ సర్వీస్‌ పునరుద్దరించడంపై హర్షం వ్యక్తం చేస్తూనే అదే సమయాల్లో నిడమనూరు నుంచి నల్గొండకు మరో సర్వీస్‌ను నడపాలని కోరారు.

అర్టీసీ బస్టాండ్‌లో అన్నదానం

మిర్యాలగూడ టౌన్‌ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ ఆవరణలో వాసవి, వనిత , కుసుమ క్లబ్‌ల ఆధ్వర్యంలో అమృత హస్తం కార్యక్రమంలో భాగంగా ప్రయాణీకులు, కార్మికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని క్లబ్‌ల డిస్ట్రిక్ట్‌ ఇన్‌చార్జ్‌, పీఆర్‌ఓ రాయపూడి భవాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రీజినల్‌ చైర్‌పర్సన్‌ వీరవెల్లి పద్మావతి, జోన్‌ చైర్‌పర్సన్‌ కొప్పు రావూరి రమాదేవి, డిస్ట్రిక్ట్‌ ప్రొగ్రాంకో ఆర్డినేటర్‌ తిరునగరు పద్మావతి, ఆయా క్లబ్‌ల నిర్వహకులు కొండూరు ఇందిరా, పైడిమర్రి ఉషాబాలా, గుండా లక్ష్మి, ఉట్కూరి గీత, నర్సింహ్మారావు, మామిడి ప్రేమ సింధూరి, రాఘవేంద్ర, హనుమాన్‌ పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షం

వేములపల్లి : మాజీ మంత్రి జానారెడ్డి తనయుడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డికి ఏఐసీసీ పార్లమెంట్‌ అభ్యర్థి ప్రకటించడంపై కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, కిసాన్‌సెల్‌ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, మైనార్టీ సెల్‌ మండల అధ్యక్షుడు ఎస్‌కె.హాజీ, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు వినోద్‌, నాయకులు కిరణ్‌రెడ్డి, గురవయ్య, పాల్వాయి నాగేష్‌, నాగేష్‌, నాగయ్య, రాములు, సునీల్‌, జాని, సుందర్‌, రాము, వెంకట్‌, రమణ, అశోక్‌, మహేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

పశుసంపదను కాపాడుకోవాలి


విజేతలకు బహుమతులు అందిస్తున్న లింగారెడ్డి

పెద్దవూర : ప్రస్తుత శాస్త్ర సాంకేతిక యుగంలో పశు సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైన ఉందని మాజీ జెడ్పీ వైస్‌ చైర్మన్‌ కర్నాటి లింగారెడ్డి అన్నారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో శ్రీశ్రీ దున్న ఇద్దాస్‌ ఆరాధనోత్సవాల సందర్భంగా ఫ్లడ్‌ లైట్ల వెలుతురులో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి న్యూ కెటగిరి ఎద్దుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన శుక్రవారం రాత్రి బహుమతులను అందజేసి మాట్లాడారు. ఈ పోటీల్లో మొత్తం 8 జతల ఎద్దులు పాల్గొనగా గుర్రంపోడు మండలం ఐతరాజు సత్యనారాయణ ఎద్దుల జత నిర్ణీత 20 నిమిషాల వ్యవధిలో 3,542 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతి రూ.30వేలను గెల్చుకున్నాయి. ద్వితీయ బహుమతిని అనుముల మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన సంకూరి అనంతరాములు ఎద్దులు 3457 అడుగుల దూరం లాగి రూ.25వేలు గెల్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్టీఓ జటావత్‌ రాంకుమార్‌, మాజీ సర్పంచ్‌ సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి, ఎంపీటీసీ జటావత్‌ జ్యోతికృష్ణ, సోమాని, ఉంగరాల శ్రీను, పగడాల నాగరాజు, రాంభూపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విధ్‌ ఏ దాన్‌ ఫౌండేషన్‌ సేవలు అభినందనీయం


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్‌ సభ్యులు

హాలియా : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విధ్‌ ఏ దాన్‌ ఫౌండేషన్‌ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఏకే ఫౌండేషన్‌ చైర్మన్‌ కట్టెబోయిన అనిల్‌కుమార్‌ అన్నారు. విధ్‌ ఏ దాన్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలోని అనుముల మండలానికి చెందిన సోషల్‌ వెల్ఫేర్‌ పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయానికి సంబంధించిన 200పైచిలుకు టైటిల్‌ పుస్తకాలు, బీరువా, ప్రింటర్‌, స్కానర్‌, ఐదు టేబుల్స్‌, 20 చైర్లు అందజేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహకరించిన ఫౌండేషన్‌ సభ్యులు వంగాల మేరీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్‌ కో ఫౌండర్‌ ఈదర లక్ష్మీ ప్రసన్న, పాఠశాల ప్రిన్స్‌పాల్‌ రవి, ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు డీఏఓ రవీందర్‌రెడ్డి, యాదవ సంఘం నాయకులు మన్నెం శ్రీనివాస్‌, కండగట్ల సందీప్‌కుమార్‌, లైబ్రరీన్‌ మేరావత్‌ శ్రీను నాయక్‌, ఏకే ఫౌండేషన్‌ సభ్యులు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయం


సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

మిర్యాలగూడ : గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయంగా కాంగ్రెస్‌ ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్‌ గ్రామశాఖ నాయకులు తిప్పన రాంరెడ్డి, మంద సైదులు, తిప్పన రవీందర్‌రెడ్డిలు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని సుబ్బారెడ్డిగూడెంలో గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ నిధులతో సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జల నర్సిరెడ్డి, గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, వంగాల కృష్ణారెడ్డి, ఇంద్రపల్లి గురువయ్య, రెడ్డపంగ రమేష్‌, గురువారెడ్డి, తిప్పన శివయ్య, సతీష్‌, కూరాకుల నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది జనార్ధన్‌రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శ్రీనివాస్‌ యాదవ్‌

మిర్యాలగూడ టౌన్‌ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని బీఆర్‌ఎస్‌ పట్టణ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌ యాదవ్‌ అన్నారు. శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్‌ టోర్ని ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండల్‌ గౌడ్‌, దుర్గాచారి, శ్రీనివాస్‌, మల్లేష్‌, నిరజ స్కూల్‌ కరస్పాండెంట్‌ రాజు, తదితరులున్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

నల్లగొండ రూరల్‌ : ఎండిన వరిపంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున అన్నారు. శనివారం మండలంలోని అప్పాజిపేట, కంచనపల్లి, అనంతారం, కొత్తపల్లి, జి.చెన్నారం గ్రామాల్లో ఎండిన పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. పంట దిగుబడికి వచ్చే సమయంలో భూగర్భజలాలు అడుగంటి వరిచేలు ఎండిపోతున్నాయని, ఎకరానికి రూ.10వేల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలన్నారు. అదే విధంగా పండ్ల తోటల రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఆయన వెంట పార్టీ మండల నాయకులు సత్యనారాయణ, యాదయ్య, రామకృష్ణారెడ్డి, మల్లయ్య, రాములు, చిన్న, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్‌

చందంపేట : దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్‌ బాలునాయక్‌ అన్నారు. శనివారం నేరెడుగొమ్ము మండలంలోని చిన్నమునిగల్‌ గ్రామ సమీపంలోని బ్యాక్‌ వాటర్‌ పరిధిలో ఉన్న గోపాలస్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమునిగల్‌ ఏర్పాటవుతున్న అంభ భవాని లిఫ్ట్‌ పనులు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు సాగునీటి ఇబ్బందులు తీరనున్నాయన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, ముక్కమల వెంకటయ్యగౌడ్‌, శ్రీశైలం, బిక్కునాయక్‌, యుగేందర్‌రెడ్డి, పాపానాయక్‌, వెంకటయ్య, రమేశ్‌నాయక్‌, రాంసింగ్‌ పాల్గొన్నారు.

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు


తెప్పలమడుగులో పూజలు చేస్తున్న జైవీర్‌రెడ్డి

పెద్దవూర : దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తెప్పలమడుగు గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఎమ్మెల్యే శనివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేకు గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొద్దంతా పనిచేసిన రైతులు, కూలీలు సాయంత్రం ఇంటికి రాగానే గ్రామంలో ఉన్న దేవాలయానికి వెళ్లి భజనలు చేయడం ఎంతో సంతృప్తిని కలిగిస్తుందన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్‌, నియోజకవర్గ కాంగ్రెస్‌ మహిళా అధ్యక్షురాలు చామల సువర్ణభాస్కర్‌రెడ్డి, జయమ్మ శంభయ్య, సాగర్‌రెడ్డి, రామలింగయ్య, చిన్న మల్లయ్య, పెదమల్లయ్య, పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


మహిళలకు బహుమతులు ప్రదానం చేస్తున్న సభ్యులు

దేవరకొండ : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించాలని దేరకొండ స్పోర్ట్స్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు ఎన్‌వీటీ అన్నారు. శనివారం పట్టణంలోని అసోసియేషన్‌ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం మహిళలకు పరుగు పందెం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీజే శాంసన్‌, భాస్కర్‌రెడ్డి, క్రాంతి, పాండు, భాస్కర్‌, ఆంజనేయులు, తదితరులున్నారు.

రిటైర్డ్‌ ఉద్యోగుల భవనంలో..

పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్‌ ఉద్యోగుల సంఘం భవనంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళీ మాట్లాడారు. అనంతరం పలువురు మహిళా రిటైర్డ్‌ ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్‌ ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నాగార్జునసాగర్‌ : సీపీఎస్‌ విధానం రద్దు చేయాలని తెలంగాణ సీపీఎస్‌ రాష్ట్ర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శిరందాసు రాందాసు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, అనంత, లలిత, రేణుక, పాగమణి, రమాదేవి, బాలు, సీతారాం పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఘనంగా రుద్రాభిషేకం


శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

పెద్దవూర: మండలంలోని బట్టుగూడెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం అర్ధరాత్రి సమయంలో శివుడికి లింగోద్భావ సమయంలో రుద్రాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. జాగారం సమయంలో దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భజనలు భక్తులను ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు అనంతరామశర్మ, సూర్యనారాయణశర్మ, పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం


హాలియా : పేరూర్‌లో శివపార్వతుల కల్యాణం జరిపిస్తున్న పురోహితులు


పెద్దవూర: బట్టుగూడెంలో శివపార్వతుల కల్యాణానికి హాజరైన భక్తులు


నిడమనూరు : ముప్పారంలో స్వామి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని వాడపల్లి కృష్ణా, మూసీ నదుల సంగమం వద్ద వెలసిన శ్రీమీనాక్షి అగస్త్యేశ్వరస్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని శనివారం తెల్లవారుజామున 3గంటల సమయంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వందల సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్‌ : పట్టణంలోని శివాలయం, చైతన్యనగర్‌లో గల శ్రీశ్రీ ఉమామహేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణానికి పట్టణ పరిసర ప్రాంతాలే కాకుండా గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. అదే విధంగా ఉమామహేశ్వరీ స్వామివారి ఆలయంలో శివ పార్వతుల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ నిర్వహకులు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ నిర్వహకులు వారే స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులు కూనల గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి యాదగిరి, కోశాధికారి మాలి మధుసూధన్‌రెడ్డి, కోల సైదులు, మూల రాజీరెడ్డి, సింగు రాంబాబు, నాగేందర్‌రెడ్డి, బంటు శ్రీను, గుణగంటి శ్రీనులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

హాలియా : మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా అనుముల మండలంలోని పేరూర్‌ గ్రామంలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర ఆలయంలో స్వామి వారి కల్యాణాన్ని శనివారం తెల్లవారు జామున వైభవంగా నిర్వహించారు. అర్చకులు గంగపురం రాకేష్‌ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణ నడుమ స్వామివారి కల్యాణతంతు నిర్వహించారు. భక్తులు శివపార్వతులను దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకుని కానుకలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌ కొండారెడ్డి, దేవాదాయ శాఖ ఈఓ వెంకటనారాయణ, కమిటీ సభ్యులు శ్రీనయ్య, యడవెల్లి సునిత పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్‌) : మండలంలోని రాజవరం శివారులోని దట్టమైన అడవిలో కొలువైన స్వయంభువు మల్లప్పాయ శివపార్వతుల కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చక బృందం స్వామి వారికి కల్యాణతంతు నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు తలంబ్రాల బియ్యం, పుస్తెమెట్టెలను ఆలయ కమిటీ చైర్మన్‌ బొల్లేపల్లి వెంకటరమణరాజు అందజేశారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి కల్యాణోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌ బొల్లెపల్లి వెంకటరమణరాజు, మాజీ ఎంపీపీ అల్లి పెద్దరాజు, మాజీ సర్పంచ్‌లు, రంగసాయి, బాణావత్‌ కైకాబిక్షా నాయక్‌, పోలేపల్లి సైదమ్మ అంజి, కమిటీ సభ్యులు నరసరాజుచ పుల్లంరాజు, నాయకులు బాలు, కిషన్‌, నాగార్జున్‌, పుల్లంరాజు, శ్రావన్‌, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: మహాశివరాత్రి ఉత్సవాలల్లో భాగంగా మండలంలోని బట్టుగూడెం గ్రామంలోని శ్రీ ఇష్టకామేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణం మంత్రోఛ్చారణలతో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివరాత్రి రెండవ రోజున శివ పార్వతులకు కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అనంతరామశర్మ, సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారి తాళిబొట్టును భక్తులకు చూపించి అనంతరం కళ్యాణాన్ని నిర్వహించారు. క్తులు తలంబ్రాలు తీసుకువచ్చి స్వామివార్లకు సమర్పించారు. మహిళలు వేసిన దాండియా కోలాటం భక్తులను అలరించింది. కల్యాణం సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 4వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


మిర్యాలగూడ : వాడపల్లిలో స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ఈ కార్యక్రమంలో కూన్‌రెడ్డి శేషిరెడ్డి, నక్కల నాగిరెడ్డి, కూన్‌రెడ్డి రామాంజిరెడ్డి, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, నక్కల రామాంజిరెడ్డి, విజయేందర్‌రెడ్డి, కూన్‌రెడ్డి గోవిందరెడ్డి, సత్యానారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి, దేశ్‌కుమార్‌, శంకర్‌, విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామంలో శనివారం తెల్లవారుజామున పార్వతీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛరణల మధ్య కల్యాణమహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహాశివరాత్రి మరుసటి రోజు ఇక్కడ కల్యాణం జరగడం సాంప్రదాయంగా వస్తుంది.

కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

నిడమనూరు : మహా శివరాత్రి సందర్భంగా మండలంలోని ముప్పారంలోల శనివారం నిర్వహించిన శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్‌ సుంకి మల్లప్ప, జెడ్పీటీసీ నందికొండ రాజేశ్వరిమట్టారెడ్డి, మేరెడ్డి చెన్నకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, అంకతి వెంకటరమణ, వల్లభరెడ్డి, అంకతి సత్యం, కొండా శ్రీనివాసరెడ్డి, సైదులు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.